ప్రజాశక్తి
బుధవారం 15 నవంబర్ 2023
5
అనంతపురం





ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నేమకల్లు గ్రామస్తులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రజారక్షణభేరికి కదిలిన ఎర్రదండు



◆ నేడు విజయవాడలో సిపిఎం బహిరంగ సభ ◆ మూడు రైళ్లలో కష్టజీవుల పయనం

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి ప్రజారక్షణ భేరి సభకు ఎర్రదండు కదిలింది. సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో బుధవారం జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కష్టజీవులు మంగళవారం సాయంత్రం పయనమయ్యారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే సభకు ఇప్పటికే ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయి. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఈ సభకు హాజరవుతున్నారు. సభలో పాల్గొనేందుకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి ప్రశాంతి, కొండవీడు, ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు వెళ్లారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి కాంక్షిస్తూ అక్టోబర్ 2న రాష్ట్ర సదస్సుతో ప్రజారక్షణభేరి కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రజారక్షణ భేరి యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు ప్రాంతల నుంచి మొదలైంది. రాయలసీమ ప్రాంతంలో కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమైంది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అధ్యక్షతన సాగిన ఈ యాత్రలో రాయలసీమ ప్రాంత వెనుకబాటుతనం, పాలకుల నిర్లక్ష్యం అంశాలను ఎత్తి చూపారు. తాడిపత్రిలో ప్రారంభమైన యాత్ర గుత్తి, పామిడి, అనంతపురం, రాప్తాడు, పెనుకొండ, హిందూపురం, పుట్టపర్తి మీదుగా కదిరి నుంచి అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించింది. ఈ యాత్రకు ముందే అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధిపై మేధావులతో చర్చావేదికలు సైతం నిర్వహించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా స్కూటర్ యాత్రను సైతం అనంతపురం జిల్లాలో చేపట్టారు. ఇంటింటికి కరపత్రాల ద్వారానూ సమగ్రాభివృద్ధిపై చర్చను లేవనెత్తారు.

ప్రత్యామ్నాయంపై చర్చ

ఉమ్మడి అనంతపురం జిల్లా వెనుకబాటుకుగల కారణాలతో చెప్పడమే కాకుండా అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను సిపిఎం సూచిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. కరువులకుగల కారణాలను విశ్లేషించడమే కాకుండా ఈ జిల్లాకు సాగునీటి ఆవశ్యకతను ఈ ప్రజారక్షణ భేరి యాత్ర సందర్భంగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేసామని ఆయన వివరించారు. ఉన్న వనరులను ఏ రకంగా వినియోగించుకోవచ్చు అన్నది ప్రభుత్వాల ముందు ఉంచామన్నారు. అదే రకంగా ఖనిజ సంపదకు నిలయమైన ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి గురించి కూడా తెలియజేశామన్నారు. నేడు జరిగే రాష్ట్ర స్థాయి సభలోనూ అసమానతలు లేని అభివృద్ధి అంశమే ప్రధానంగా ఉంటుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఇదే ప్రధాన అజెండాగా ముందుకు తీసుకురావాలన్నది సిపిఎం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలను ప్రజల ముందు ఉంచనున్నట్లు తెలియజేశారు.



అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి విజయవాడకు వెళ్తున్న కష్టజీవులు

'గ్రామాభివృద్ధికి సహకారం లేదు'

◆ హామీలు అమలయ్యేలా చూడండి
◆ జెసికి విన్నవించిన నేమకల్లు గ్రామస్తులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

కంకర క్వారీ గనుల ఏర్పాటు సమయంలో వాటి యజమానులు గ్రామాభివృద్ధి కోసం సహకరిస్తామని అనేక హామీలు ఇచ్చారని ఆయితే ఆచరణలో వాటిని అమలు చేయడం లేదని నేమకల్లు గ్రామస్తులు తెలియజేశారు. బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామం వద్ద రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ గనుల ఏర్పాటు కోసం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నేమకల్లు గ్రామం వద్ద రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ గనులను ఏర్పాటు చేసేందుకోసం ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు వా అభిప్రాయాలను తెలియజేశారు. కంకర మిషన ద్వారా గ్రామానికి పెద్దగా ఉపయోగ లేదన్నారు. గ్రామ పరిధిలో అభివద్ధి కార్యక్రమాలు వారు ఏమీ చేయడం లేదన్నారు. గ్రామాభివృద్ధి కోసం కంకర మిషన్ యజమానులు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేమకల్లు గ్రామం పరిధిలో ఉన్న గనులు, క్రషర్ యూనిట్ల వారు కమిటీ ఏర్పాటు చేసుకుని సిఎస్ఆర్ కార్యకలాపాలు ద్వారా నేమకల్లు గ్రామం అభివద్ధి కోసం ఖర్చు చెయ్యాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసిబి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పివి.కిషోర్ రెడ్డి, ఎపిపిసిబి ఎఈఈ కృష్ణారెడ్డి, తహసీల్దార్ మైసమ్మ, సర్పంచి పరమేశ్వరతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి

పుస్తకాలతో అనంతమైన విజ్ఞానం

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రపంచాన్ని తెలియజేసి, విజ్ఞానాన్ని అందించే మంచి నేస్తం పుస్తకం అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో బాలల దినోత్సవంతో పాటు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో'.. అని కందుకూరు వీరేశలింగం పంతులు అన్న మాటలు అక్షర సత్యాలన్నారు. మంచి పుస్తకాలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను అందిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ చదువుకునేందుకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లు చెప్పారు. సెలఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయం అభివద్ధికి గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉమాదేవి చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉమాదేవి, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వజ్రకరూరులో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

వజ్రకరూరులో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. వజ్రకరూర్ మండల కేంద్రంలోని శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 9-30 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వజ్రకరూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

అనంతపురం : జిల్లాకేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత అధ్యక్షతన సహకార వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సహకార పథాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత సహకార గీతా లాపనతో వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఈ సంవత్సరం నినాదమైన 'దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర'పై చర్చావేదిక నిర్వహించారు. తర్వాత అభివృద్ధికి అవసరమైన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం.ప్రభాకర్‌రెడ్డి, నాబార్డు డిడిఎం అనురాధ, బ్యాంకు డైరెక్టర్ జగదీశ్వరరెడ్డి, బ్యాంకు ఓఎస్‌డి ఎస్.సూర్యనారాయణ, సిఇఒ రామ్‌ప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖరాణి, శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు, జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం.నాగరాజు, డిసిఎం, సిఏ శిక్షణార్థులు, శిక్షణ కేంద్రం సిబ్బంది, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

అనంతపురం సిటీ : ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త జె.వరప్రసాద్‌రావు సూచించారు. మంగళవారం నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ హైస్కూల్లో లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు. బోధనలో టీచింగ్ పీరియడ్‌తోపాటు ప్రాక్టీస్ పీరియడ్ కూడా ఉంటుందన్నారు. కావున తరచుగా తరగతులను సందర్శిస్తూ ఉండాలని ఎంఇఒలు, హెచ్ఎంలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ నాగరాజు, డైట్ ప్రిన్సిపల్ రామకృష్ణ, జిల్లా ఉప విద్యాధికారి పద్మప్రియ, రాష్ట్ర పరిశీలకులు వెంకటరెడ్డి, సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ వింగ్ అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక రంగం అభివృద్ధితోనే దేశాభివృద్ధి

జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన



నెహ్రూకు నివాళులర్పిస్తున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన, తదితరులు

అనంతపురం : సాంకేతిక రంగం అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన అన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక జెఎన్‌టియు విశ్వ విద్యాలయంలోని పరిపాలన భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావించిన అప్పటి ప్రధాని నెహ్రూ అప్పట్లోనే సాంకేతికతకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కావున ప్రతి ఒక్కరూ పరిశోధనాత్మకంగా ఆలోచించినప్పుడే నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు కేశవరెడ్డి, శోభాబిందు, పి.సుజాత, ఎన్.విశాలి, వి.బి.చిత్ర, ఎ.సురేష్‌బాబు, బి.దుర్గాప్రసాద్, జి.వి.సుబ్బారెడ్డి, పద్మ సువర్ణ, చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఆచార్యులు వి.శంకర్, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, టి.బాలనరసయ్య, టి.నారాయణరెడ్డి, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, డి.విష్ణువర్ధన్, ఎం.రామ శేఖరరెడ్డి, కె.ఎఫ్.భారతి, కళ్యాణి రాధా, దిలీప్‌కుమార్, అజిత, శివలింగారావు, డిప్యూటి రిజిస్ట్రార్ ఎన్.మధుసూదనరెడ్డి, దుర్గాప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో బాలికలపై వేధింపులు దుర్మార్గం

◆ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోండి ◆ కలెక్టర్, ఎస్పీలకు మహిళా సంఘాల నేతల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆత్మకూరు మండలం, తలుపూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 1, 2 తరగతుల బాలికలపై వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా, మహిళా సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా, జెవివి, మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జెవివి జిల్లా గౌరవాధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి మాట్లాడుతూ తలుపూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1,2 తరగతులు చదువుతున్న బాలికలను కొంత కాలంగా జోష్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు అసభ్యకరమైన పద్ధతుల్లో బాలికలను వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. నాలుగు నెలల ముందు ఈ విషయం గ్రామస్తులకు తెలిసిందన్నారు. ఒక అమ్మాయి స్కూలుకు వెళ్లకుండా ఉండడంతో తల్లిదండ్రులు ఆ అమ్మాయిని విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. పిల్లలకు ఆ ఉపాధ్యాయుడు బూతు సినిమాలు చూపించి, బూతు మాటలు నేర్పిస్తున్నట్లు తెలిసిందన్నారు. మద్యం తాగడంతో పాటు కొద్ది మంది పిల్లలకు తాపిస్తున్నాడని తెలిసిందన్నారు. పిల్లలు బట్టలు విప్పించి, లైంగిక అసభ్య చర్యలకు పాల్పడేటట్లు చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై ఎంఇఒ, పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే ఉపాధ్యాయుడు జోష్‌కుమార్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా మరో పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపారని తెలిపారు. అక్కడ కూడా ఆయన ప్రవర్తన అలాగే ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయాలపై ఆ గ్రామాన్ని మహిళా సంఘాలుగా తాము పరిశీలించామన్నారు. ఆ ఉపాధ్యాయుని చేష్టలకు భయపడి కొందరు వారి పిల్లలను మరో స్కూల్‌కు పంపినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇంతటి అమానవీయమైన ఈ సంఘటనపై అధికారులు నిష్పాక్షపాతంగా విచారణ జరిపి జోష్ కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు చేసిన దారుణం బయటకు రాకుండా కప్పిపుచ్చేందుకు యత్నించిన విద్యాశాఖ, పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ, అయేషా తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసి ఎస్పీ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న ఐద్వా, మహిళా సంఘాల నాయకులు

ఆకలికేకలు కనిపించవా.?

కొనసాగుతున్న గన్నెవారిపల్లి పంచాయతీ కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పంచాయతీ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వానికి, అధికారులకు కనిపించడం లేదని గన్నెవారిపల్లి పంచాయతీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గన్నెవారిపల్లి 1, 2 సచివాలయాల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిసరాలను నిత్యం శుభ్రం చేసే కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వానికి మనస్సు రాలేదా.. అని నిలదీశారు. వాలంటీర్లకు అయితే నెలనెలా జీతం చెల్లిస్తారుగానీ, కార్మికులు కనిపించలేదా.. అని ప్రశ్నించారు. గన్నెవారిపల్లి గ్రామ పంచాయతీలో 29 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తుండగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేతనాలు చెల్లించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అటు ప్రభుత్వానికిగానీ, ఇటు అధికారులకుగానీ కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ అధికారి రాజేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజి, పంచాయతీ కార్మికులు రాజు, రామకృష్ణ, సంధ్యాభాయి, అచ్చమ్మబాయి, ఓబయ్య, కుళ్లాయప్ప, చలపతి పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న గన్నెవారిపల్లి పంచాయతీ కార్మికులు

సమన్వయనంతో పనిచేద్దాం

ఆత్మీయ కమిటీ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గెలుపే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం కలిసి పని చేస్తామని టిడిపి అర్బన్ ఇన్‌ఛార్జి ప్రభాకర్‌చౌదరి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని శ్రీ 7 కన్వెన్షన్ హాల్‌లో జనసేన, టిడిపి ఆత్మీయ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే కార్యక్రమం మొదలవుతుందన్నారు. అలాగే ఓటర్ల జాబితాలో అక్రమాలపై, రోడ్ల దుస్థితిపై ఉమ్మడి పోరాటం చేయనున్నట్లు తెలిపారు. అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా రాక్షస వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా కార్యకర్తలకు సమస్యలు ఎదురైతే సమన్వయం చేసుకుని పరిష్కరిస్తామన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుల పర్యటనలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు సృష్టిస్తున్న అడ్డంకులను ఖండిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు పొదిలి బాబురావు, భవాని రవికుమార్, పెండ్యాల శ్రీలత, మురళీకృష్ణ, జయరామ్‌రెడ్డి, మారుతి, అంకే ఈశ్వరయ్య, కుమ్మర నాగేంద్ర, సంజీవరాయుడు, రాపా ధనుంజయ్, కిరణ్‌కుమార్, జయమ్మ, విజయ్‌కుమార్, ముప్పూరు కృష్ణ, సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, మేదర వెంకటేష్, రోళ్ల భాస్కర్, వెంకటనారాయణ, చక్రపాణి, దరాజ్ బాషా, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, లాల్‌స్వామి, సంపత్, వెంకటనారాయణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ పనులు

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



రోడ్డు పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న జాయింట్‌కలెక్టర్

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం బైపాస్ రోడ్డు కోసం భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాయదుర్గం పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు నుంచి అనంతపురం రోడ్‌లో ఉన్న 74ఉడేగోళం వరకు ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. భూ సేకరణ ప్రక్రియను వేగువంతంగా పూర్తి చేసి బైపాస్ రోడ్డు పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణిసుస్మిత, ఆర్అండ్‌బి డీఈ రవిశంకర్ రెడ్డి, తహశీల్దార్ ఓబులేసు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

బొమ్మనహాల్: చిరుధాన్యాల సాగు విస్తీర్ణం రెండింతలు పెంచాలనే రైతులకు మరింత ప్రోత్సాహం అందించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని కురువళ్లి గ్రామంలో మద్దతు ధరతో చిరుధాన్యాల సేకరింపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో చిరుధాన్యాలను సేకరణ చేయాలన్నారు. రాగి, కొర్ర, సజ్జ, జొన్న లాంటి చిరుధాన్యాలకు సంబంధించి మద్దతు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. మండలంలో చిరుధాన్యాల సాగుకు సంబంధించి ఇప్పుడున్న విస్తీర్ణాన్ని రెండింతలు పెంచాలన్నారు. డిసెంబర్లో పంట కోతకు వచ్చే వరి పంటను కూడా మద్దతు ధరతో సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎఇఒ గోపాల్, రైతులు పాల్గొన్నారు.

ఎఫ్ఎన్ఒలకు 9 నెలలుగా అందని వేతనాలు

ఆందోళనలో కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-నార్పల

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న ఎఫ్ఎన్ఒలకు 9 నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెండేళ్ల క్రితం ఎఫ్ఎన్ఒలు విధుల్లోకి చేరారు. వీరు ఆసుపత్రులకు వచ్చే రోగులకు వివిధ వైద్య సేవలు అందించడంతోపాటు గాయాలైన వారికి డ్రెస్సింగ్ చేయడం వంటి విధులు నిర్వహిస్తుంటారు. అయితే వీరికి తొమ్మిది నెలల నుంచి వేతనాలు రావడం లేదని ఎఫ్ఎన్ఒలు వాపోతున్నారు. జీతాలు రాకుంటే కుటుంబాలు ఎలా గడవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణతోపాటు పిల్లలకు స్కూల్ ఫీజులు కూడా కట్టలేని దీనావస్థలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ కుటుంబాల సమస్యలను గుర్తించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలని ఎఫ్ఎన్ఒలు కోరుతున్నారు.

పుస్తకం.. ఓ మంచి నేస్తం

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు - గ్రంథాలయ వారోత్సవాల్లో వక్తలు



పుట్లూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పుట్లూరు : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా బాలల దినోత్సవం, జవహర్‌లాల్ నెహ్రూ జయంతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో గ్రాంథాలయ అధికారి జయరాములు, పాఠకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రాయదుర్గం : గుమ్మఘట్ట మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ సర్పంచి చిత్ర శేఖరప్ప ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రమ్య, గ్రంథాలయ అధికారి నాగరాజు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ విశ్వనాథ్, పాఠకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంతోపాటు తగ్గుపర్తి గ్రంథాలయాల్లో పురుషోత్తమనాయుడు, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరవకొండ : పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మిణీ, గ్రంథాలయాధికారి వై.ప్రతాప్‌రెడ్డి, విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



గుత్తిలో..



ఉరవకొండలో..

పెద్దవడుగూరు : స్థానిక గ్రంథాలయంలో అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచి వరలక్ష్మి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి, శేషమరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి.కృష్ణ, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని శ్రీసాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రంథాలయ అధికారులు హెచ్.రామాంజనేయులు, వేణుగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.షేక్షావలి, హెచ్ఎం డి.షబ్బీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్ఎన్.మూర్తి, గ్రంథాలయాధికారి శ్రీనివాసులు, సిబ్బంది ఉమామహేశ్వరి, శ్యామల, బాలచందర్, యమున, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలో..

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం



ఓబులేసు (పాతచిత్రం)

శింగనమల : మండల పరిధిలోని సి.బండమీదపల్లి వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... అమరావతి రోడ్డు విస్తరణలో భాగంగా తాడిపత్రి-అనంతపురం వరకూ రోడ్డు పనులు సాగుతున్నాయి. ఇందులో భాగంగా బండమీదపల్లి దాటగానే కంకర రోడ్డు వేశారు. ఈనేపథ్యంలో మండల పరిధిలోని జూలాకాలువ గ్రామానికి చెందిన వేపమాను ఓబులేసు తన కూతురికి తీవ్ర జ్వరం రావడంతో సోమవారం రాత్రి అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లాడు. చికిత్స చేయించుకుని తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా బండమీదపల్లి వద్దకు రాగానే దుమ్మూధూళి ధాటికి రోడ్డుపై ఉన్న కంకర కనిపించలేదు. దీంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. కూతురుకు స్వల్ప గాయాలు కావడంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కుటుంబ పెద్ద మృతిచెందడంతో భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు బోరున విలపించారు. కాగా రోడ్డు పనులు జరుగుతుండటంతో రోడ్డుపై విపరీతమైన దుమ్మూధూళి వస్తోంది. దీనికితోడు ఎక్కడ పడితే అక్కడ కంకర, మట్టి, గుంతలు తీశారు. వీటి వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదు. ఈనేపథ్యంలో వాహనాలు వచ్చినప్పుడు దుమ్మూధూళికి ముందు ఏముందో కనిపించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగమే ఓబులేసు మృతిచెందాడని కుటుంబ సభ్యులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భారీ వాహనాలు వెళ్లే ముందు దుమ్మూధూళి రాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

చెట్టును ఢీకొని యువకుడు మృతి

రాయదుర్గం : రాయదుర్గం మండలం మల్లాపురం తండా వద్ద మంగళవారం సాయంత్రం మోటర్ సైకిల్ చెట్టుకు ఢీకొన్న ఘటనలో మండలంలోని 74- ఉడేగోళం గ్రామానికి చెందిన నవీన్ (28)మృతి చెందాడు. ఉడేగోళంలోని తమలపాకు తోటలో పని చేసే నవీన్ భార్యను కర్ణాటక రాష్ట్రం గుడేకోట తాలూకా బొమ్మ దొడ్డి గ్రామంలో పుట్టింటికి వదిలి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

బాలోత్సవ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఉరవకొండ

నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ ఆధ్వర్యంలో ఊరగాద్రి బాలోత్సవం-2023లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం ఉప మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, దుర్గాకళ్యాణి మాట్లాడుతూ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా 18 విభాగాల్లో పోటీలు నిర్వహించి 250 మందిని విజేతలుగా గుర్తించి బహుమతులు అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులు, సిబ్బందికి ఉరవకొండ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సురేంద్ర సహకారంతో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, గీతా ప్రచార సమితి అధ్యక్షులు దివాకర్, శిరిడీ సాయి సేవా సమితి అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉరవకొండ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సురేంద్ర, నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలపై అగాహన

పెద్దవడుగూరు : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌బికె కేంద్రంలో మంగళవారం పత్తి కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మార్కెట్ యార్డు ఛైర్మన్ హరినాథరెడ్డి, సీఎస్ సత్యనారాయణచౌదరి, సహాయ మార్కెటింగ్ సంచాలకులు ఆనంద్, కార్యదర్శి రామచంద్రుడు, పర్యవేక్షకులు రాజడుతాయప్ప, మండల వ్యవసాయాధికారిణి మల్లీశ్వరి పాల్గొని రైతులకు ప్రస్తుతం ప్రభుత్వం పత్తిపంటకు కల్పిస్తున్న మద్దతు ధరలు, కొనుగోలు అంశాలపై చర్చించారు.

పరిశోధనల హక్కుల కోసం కృషి చేయాలి

జెఎన్‌టియుఉపకులపతి రంగ జనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

జెఎన్‌టియు పరిధిలో పని చేసే అధ్యాపకులు వారి రంగాల్లో పరిశోధన చేసిన వాటికి పేటెంట్ సాధించేందుకు కృషి చేయాలని ఉపకులపతి జి.రంగజనార్ధన పిలుపునిచ్చారు. మంగళవారం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆచార్యులు జి.ప్రశాంతి పేటెంట్ గ్రాంట్ అయిన సందర్భంగా అభినంధించారు. ఈమె ఏ న్యూ మెథడ్ టు ఫ్యా బ్రి కేట్ డిఫరెంట్ లేయర్డ్ ఏఎల్ 7075/ఎస్ ఐ సి ఫంక్షనలీ గ్రాడెడ్ మెటీరియల్స్ యూసింగ్ పవర్ మెతలారుజి టెక్నిక్యూ అనే అంశంపై పేటెంట్ గ్రాంట్ అయినదని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, ఇ.కేశవరెడ్డి, పి.సుజాత, ఎన్.విశాలి, సి.శోభాబిందు, జి.వి.సుబారెడ్డి, ఎ.సురేష్‌బాబు, పద్మసువర్ణ, బి.ఈశ్వర్‌రెడ్డి, బి.చంద్రమోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ, చెన్నారెడ్డి, రమణారెడ్డి, బాల నరసయ్య, స్వరూపారాణి, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆచార్యులు జి.ప్రశాంతిని సత్కరిస్తున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

జాతీయస్థాయిలో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగండి

ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

జాతీయ స్థాయిలో జరిగే సైక్లింగ్ పోటీల్లో గెలుపే లక్ష్యంగా క్రీడాకారులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది కృషి చేయాలని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గడేకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైక్లింగ్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్-2023లో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు బాపట్ల జిల్లా చింతాయపాలెంలో జరిగిన పోటీల్లో గడేకల్ పాఠశాల విద్యార్థులు ఐదుగురు పాల్గొని పతకాలు సాధించరన్నారు. నలుగురు విద్యార్థులు అండర్-17 బాలుర విభాగంలో కె.వినయ్, చంద్రశేఖర్, అండర్-14 బాలురు భాగంలో కె.గాదిలింగ, పిబి.భీమేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థులను జాతీయ స్థాయికి ఎదగడానికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆయూబ్‌ఖాన్, ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. తర్వాత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినీ సాయికుమారి, ప్రసాద్, వైసిపి నాయకులు అశోక్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

మందకృష్ణ మాదిగపై ఆరోపణలు సరికాదు..

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బిసిఆర్.దాస్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా పని చేస్తూ జాతి చైతన్యానికి కృషి చేస్తున్న ఎమ్మార్పిఎస్ జాతీయ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై ఎమ్మార్పిఎస్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ప్యాకేజ్ నాయకుడంటూ నిరాధారమైన ఆరోపణలు నిందలు వేయడం సరికాదని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటి చైర్మన్ బిసిఆర్.దాస్ అన్నారు. మంగళవారం ఆయన ప్రకటనలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీ ప్రధాన మంత్రులు వాజ్‌పేయ్, ప్రణబ్ ముఖర్జీ, రాష్ట్రపతులు కెఆర్.నారాయణ్ వంటి పరిపాలనలో ఎస్సీ వర్గీకరణ సాధనకు బాటలు పడ్డాయని తెలిపారు. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా వర్గీకరణపై కమిటీ వేశారని ఇది శుభపరిణామంగా మాదిగలు భావిస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశం దేశాన్ని తాకిందంటే మందకృష్ణ మాదిక అనే నాయకుని సమన్వయ పోరాటంతోనే సాధ్యమైందన్నారు. దేశంలో ఎస్సీల హక్కుల పరిరక్షణకు చారిత్రాత్మక ఉద్యమాలు కొనసాగించిన ఘనత మందకృష్ణ మాదిగదే అన్నారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఎమ్మార్పిఎస్ నాయకులు తయారు అయ్యారంటే ఆయన నేతృత్వంలో ఇప్పటి నాయకులుగా చలామణి అవుతున్న వారందరూ ఒకే గొడుగులో నుంచి వచ్చిన వారే అన్నారు. అలాంటి నేడు విమర్శలు చేయడం వెంకటేశ్వరరావు లాంటి వారు ఆత్మపరిశీలన చేసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

సిఎం జగనన్నతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే పద్మావతి

ప్రజాశక్తి-గార్లదిన్నె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని పాపినేపాళ్యం, తిమ్మంపేట, కనంపల్లి గ్రామాల్లో ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కనంపల్లి నుంచి ఏకులనాగేపల్లి వరకూ నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. అలాగే కనంపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఎడిసిసిబి, నాబార్డ్ సహకారంతో రూ.40 లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదామును ప్రారంభించారు. అనంతరం జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా ఎస్.జయలక్ష్మి నిర్మించుకున్న ఇంటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, మాజీ ఛైర్మన్ పామిడి వీరాంజనేయులు, ఎంపిపి వెంకటనారాయణ, మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

పేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ : పేదల పాలిట ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన మురళీకి రూ.1.70 లక్షలు, ఉరవకొండలోని రంగా స్ట్రీట్ చెందిన ఎర్రజోడు రామాంజనేయులుకు రూ.45 వేలు, ఎర్రజోడు రుషేంద్రకు రూ.36వేలు, వజ్రకరూరు మండలం కమలపాడుకు చెందిన ఓబుళరెడ్డికి రూ.32 వేలు, కూడేరు మండలం గొట్టుకూరు సుజాతకు 26 వేలు, కలగళ్ల గ్రామానికి చెందిన శ్రీదేవికి రూ.50 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, వజ్రకరూరు నాయకులు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్తగా గౌతమ్‌కుమార్



పవన్‌కళ్యాణ్‌తో గౌతమ్‌కుమార్

ఉరవకొండ : జనసేన, తెలుగుదేశం పార్టీల నియోజవర్గ సమన్వయకర్తగా గౌతమ్‌కుమార్ నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి అధ్యక్షులు ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ ఆయా కార్యక్రమాలు జయప్రదం చేయడానికి విశేష కృషి చేసిన గౌతమ్‌కుమార్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు జనసేన జిల్లా నాయకులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జనసేన, టిడిపి నాయకులు నిర్వహించే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహనకు జనసేన పక్షాన గౌతమ్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

కుందుర్పి : తాడేపల్లిలోని సిఎం జగన్ ఇంటి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎర్రిస్వామిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం చేయడం చాలా బాధాకరమన్నారు. అలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్ఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి, కృష్ణాపురం బాబు, మారుతి, బి.కొత్తూరు విజయ్‌కుమార్, నారాయణ, శెట్టూరు మండల గౌరవాధ్యక్షులు అనుంపల్లి మారెప్ప, మండల అధ్యక్షుడు వెట్టి తిప్పేస్వామి, అనుంపల్లి పాలాక్షి, బి.కొత్తూరు చెలిమప్ప, బసాపురం దుర్గప్ప, తదితరులు పాల్గొన్నారు.

బకాయివేతనాలు ఇవ్వాలని వినతి

అనంతపురం కార్పొరేషన్ : గుంతకల్లు క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని మున్సిపల్ ఆర్‌డి మూర్తికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సమస్యలు పరిష్కరించి 12 రోజులుగా గుంతకల్లు మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్లు చేస్తున్న రిలే దీక్షలను విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు చిరంజీవి, సిపిఐ గుంతకల్లు పట్టణ కార్యదర్శి గోపీనాథ్, మున్సిపల్ యూనియన్ నాయకులు వేణు, ముని, తదితరులు పాల్గొన్నారు.

'బాబు'తోనే రాష్ట్ర భవిష్యత్తు

గార్లదిన్నె : టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కనంపల్లిలో 'బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అంతేగాకుండా టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న మినీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణప్ప, శ్రీనివాసులు, ఓబిరెడ్డి, బిల్లా వెంకటేష్, ఉత్త హరి, చిదంబరదొర, హనుమంతురెడ్డి, కోటంక సుబ్బరాయుడు, ఎర్రిస్వామి, సామల మధు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

రాయదుర్గం రూరల్ : దీపావళి పండుగను పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో ఉన్న హమాలీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప మాట్లాడుతూ కష్టం చేసుకుని జీవించే హమాలీలు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం తనవంతుగా సాయంగా రూ.5,600 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజప్ప, సిద్ధలింగప్ప, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

కెటిఎస్ కళాశాలలో అకడమిక్ ఆడిట్

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అకడమిక్ ఆడిట్ చేశారు. ఇందులో భాగంగా అకడమిక్ ఆడిట్ అడ్వైజర్లు రాజేష్, కృష్ణవేణి కళాశాలలోని సౌకర్యాలు, ప్రగతి, విద్యా బోధనకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్పొరేట్ కళాశాలకు సౌకర్యాలు ఉన్నాయని ప్రశంసించారు. రాబోవు న్యాక్ సందర్శనలో కళాశాలకు 'ఏ' గ్రేడ్ రావడానికి అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురాంమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

ఉద్యోగం కోసం వచ్చి ఆసుపత్రిలోనే మరణం



యువకుడు ఎర్రిస్వామి (పాతచిత్రం)

రాయదుర్గం : కుటుంబ పోషణ కోసం ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేసేందుకు వచ్చిన ఓ నిరుద్యోగి గుండెపోటుతో మరణించాడు. ఛాతిలో నొప్పిగా ఉందని చికిత్స చేయించుకునేందుకు ఆసుపత్రిలోకి వెళ్లగా అక్కడే కుప్పకూలి మరణించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామానికి చెందిన ఎర్రిస్వామి(23) మంగళవారం నాడు ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగంలో చేరేందుకు వచ్చాడు. ఒంట్లో కొంచెం నలతగా ఉండడంతో ఉదయం 11 గంటలకు రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లాడు. ఎక్సరే గది వద్దకు వెళ్లగానే తీవ్ర గుండెపోటుకు గురై కుప్పకూలి కిందపడ్డాడు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది అతనికి చికిత్సలు అందించారు. అయినప్పటికీ ఫలితం దక్కకుండా యువకుడు మరణించాడు. ఈ ఘటనతో ఎర్రిస్వామి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఉదయాన్ని ఉద్యోగం కోసం వచ్చిన కుమారుడు ఇలా మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : నగరంలోని పాత రజనీబార్‌లో ఉన్న రియా ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేత డాక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో డయాబెటిక్, స్క్రీనింగ్ ద్వారా బ్లడ్ షుగర్, బిపి చేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజు 60 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు అందించారు. ఈ శిబిరంలో డాక్టర్ గీత, సీఈఓ మురళీకృష్ణ, ఛైర్మన్ లక్ష్మీప్రసాద్, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు కె.రాజశేఖర్‌రెడ్డి, సతీమణి కె.దీపిక కుమార్తె కె.వీరాధ్యారెడ్డి సహకారంతో వారి కుమారుడు కె.యస్మిత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఓబుళపతి, కిష్టప్ప, సుబ్బారావు, నబిరసూలు, రవికుమార్, సౌదామణి, నాగమణి, వెంకటరమణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

గుత్తి : మండలంలోని బేతాపల్లి పాఠశాలలో విద్యార్థులకు దాతలు సమకూర్చిన విద్యాసామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుంతకల్లులోని పరిమళ బనియన్ సెంటర్ నిర్వాహకులు కేవీ.రమణయ్య తల్లిదండ్రులు కల్లే వీరమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం విశ్రాంత ఉపాధ్యాయుడు వి.దేవరాజు సోదరి దీవెనమ్మ జ్ఞాపకార్థం 290 మంది విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. అలాగే పాఠశాలలోని గణిత ఉపాధ్యాయిని ఎం.నిరుపమ పాఠశాలకు ప్రింటర్‌ను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం ఓబుళపతి ఉపాధ్యాయులు సులోచన, సాధన, సుజాత, నిరుపమ, రామకృష్ణయ్య, శివప్రసాద్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి చందుకు సన్మానం



చందును సత్కరిస్తున్న గజమాలతో రుద్రంపేట సొసైటీ ప్రెసిడెంట్ వై.జనార్ధన్‌రెడ్డి

అనంతపురం : వైసిపి రాప్తాడు నియోజకవర్గ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రుద్రంపేట సొసైటీ ప్రెసిడెంట్ వై.జనార్ధన్‌రెడ్డి మంగళవారం గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటి వద్ద కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.


శాస్త్రీయ విజ్ఞానానికి నెహ్రూ కృషి ఎనలేనిది



నెహ్రూకు నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : దేశంలో శాస్త్రీయ విజ్ఞానానికి బీజం వేసి ఆద్యుడు జవహార్‌లాల్ నెహ్రూ నిలిచి దేశాభివృద్ధికి కృషి చేశారని జన విజ్ఞాన వేదిక నగర గౌరవాధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన అన్నారు. మంగళవారం భారత మొదటి ప్రధాన మంత్రి నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జెవివి జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి ప్రధాన మంత్రిగా, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించిన గొప్ప వ్యక్తి నెహ్రూ అన్నారు. ఆయన సేవలు నేటి తరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం ఉన్నంత వరకు ఇలాంటి నేతలు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెవివి నగర గౌరవాధ్యక్షులు గాంగే నాయక్, నగర అధ్యక్షులు రామిరెడ్డి, కార్యదర్శి వీరరాజు, నాయకులు లక్ష్మినారాయణ, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, నూర్, రిజ్వానా, నవీన్‌కుమార్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సిఎంను చేసుకోవాలి



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

'వై ఎపి నీడ్ జగన్'లో నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడాను గమణించి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం నగర శివారులోని ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలో ఉన్న తపోవనం సర్కిల్, స్టాలిన్‌నగర్‌లో వైసీపీ జెండాలను ఆవిష్కరించారు. తర్వాత 3వ సచివాలయం పరిధిలో చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ కొనసాగిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సీఎం జగన్‌కు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండడంతో అక్కసుతో ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సంక్షేమ పథకాలను ఏనాడూ ఆపలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు హుస్సేన్, నాయకులు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు శృతి, బళ్లారి నాగేంద్ర, హాజీవలి, వైఎస్‌ఆర్‌టీఎఫ్ నేత ఓబుళపతి, తపోవనం మదన్‌మోహన్‌రెడ్డి, బషీర్, బి.వి.సుబ్బారెడ్డి, ఆంజనేయులు, రంగయ్య, నాగార్జున, పురుషోత్తంరెడ్డి, రామాంజులరెడ్డి, జాఫర్, నాగేశ్వర్‌రెడ్డి, దేవాంగం రామయ్య, రామలింగయ్య, పుల్లారెడ్డి, విశ్వనాథ్, లక్ష్మీనారాయణ, అనిత, పెద్ద లక్ష్మీనారాయణ, హరి, గోపాల్ రెడ్డి, చితంబర్‌రెడ్డి, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలంటే సిఎం జగన్‌తోనే సాధ్యమని, కావున మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి అన్నారు. మంగళవారం విడపనకల్ మండలం పాల్తూరు సచివాలయం-3లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బోర్డు, జగనే ఎందుకు కావాలో తెలియజెప్పే బుక్‌లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సత్యబాబు, సచివాలయ ఇన్‌ఛార్జి పోలికి గాజుల చిన్న వెంకటేశులు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, పిఎస్‌సిఎస్ ఛైర్మన్ శ్రీరాములు, ఎంపిటిసి దాసరి వెంకటేశులు, తిమ్మరాజు, నాయకులు షణ్ముఖగౌడ్, శంకర్‌గౌడ్, వన్నారెడ్డి, కావలి వెంకటేశులు, డిష్ వెంకటేశులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని 3వ సచివాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, జి.వలిబాషా, వైసిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, శ్రీలక్ష్మీ, చెన్నవీరస్వామి, మంజునాథ, పెద్దవన్నూరప్ప, కో ఆప్షన్ సభ్యులు నజీర్, పట్టణ కన్వీనర్ శివప్ప, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైసిపి ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్‌ఛైర్మన్ శ్రీనివాసులు, వార్డు ఇన్‌ఛార్జి శివ, బషీర్, నిజాముద్దీన్, సత్యనారాయణ, శ్రీరామిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని అమ్మలదిన్నె సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల అందిస్తున్నారన్నారు. నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి డబ్బులు పడుతున్నాయన్నారు. ఈ పథకాలను చూసి పొరుగు రాష్ట్రాలు కూడా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చేందుకు సమాయత్తం అవుతున్నారన్నారు. కావున ఆయా పథకాలన్నీ కొనసాగాలంటే తిరిగి సిఎం జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి కమలాబాయి, వైసిపి మండల కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, జాతీయ ఉపాధి హామీ పథకం సభ్యుడు వేమనాథరెడ్డి, అశ్వర్థం నారాయణస్వామి దేవస్థానం ఛైర్‌పర్సన్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, రఘునాథరెడ్డి, తురకపల్లి శివారెడ్డి, చర్లపల్లి రాముడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుందుర్పి : రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సిఎం జగన్‌తోనే సాధ్యమని సర్పంచి గంగాధర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జంబుగుంపల పంచాయతీలో ఎంపిడిఒ లక్ష్మీనరసింహా అధ్యక్షతన 'ఎపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహితంగా నేరుగా సంక్షేమ పథకాలు ప్రజల ఖాతాల్లోకి వేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నవరత్నాల పేరుతో నెలలవారీగా రాష్ట్రంలో ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆయా పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌ను సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాలాక్షి, సచివాలయ మండల కన్వీనర్ రాము, మహేంద్ర, పంచాయతీ సెక్రటరీ ఫక్రుద్దీన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, డీలర్లు, గృహసారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



అనంతపురంలోని నవభారత్ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సంఘమేష్ నగర్, గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ సి.సుర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు జానపద, శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాళ్లు పద్మావతి, రమాదేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆజాద్‌నగరలోని నవభారత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే నరగంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకలను ఎజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏవో గోపాల్, డీన్‌లు సిరాజుద్దీన్, అప్పలనాయుడు, మహేష్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జిలు నీరజ, భారతి, తేజస్విణి, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సరోజినీ రోడ్డులోని లోటస్ కిడ్స్ అమెరికన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసుంధరాదేవి, కరస్పాండెంట్ డాక్టర్ నిర్మల్ ఆనంద్, డాక్టర్ విక్రమ్, ఉపాధ్యాయులు జబీనా, లావణ్య, సుమా, వీణ, పీఈటి శంకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గం రోడ్డు బ్రాంచి నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో కేక్ కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజిఎం రమేష్‌బాబు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రాధా నాయుడు, వైస్ ప్రిన్సిపల్ గౌసియా, సుధా, వాణి, ఎఒ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం పట్టణంలోని బచ్‌పన్ స్కూల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రామ్‌నగర్‌లోని బచ్‌పన్ స్కూల్‌లో భారత మొదటి ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ఛైర్మన్ దాదాగాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో చిన్నారులకు ఫ్యాన్సీ డ్రస్ కాంపిటీషన్స్ నిర్వహించారు. పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ దాదాగాంధీ మాట్లాడుతూ దేశానికి నెహ్రూ అందించిన సేవలు ఆదర్శనీయంగా నిలిచాయని తెలిపారు. విద్య, వైద్యం, శాస్త్ర సాంకేతిక విప్లవ కర్త నెహ్రూనే అన్నారు. నెహ్రూ వంటి గొప్ప నాయకుడి సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మిసరితారెడ్డి, రేష్మా, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని విజయసాయి పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుగుణ, వాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : ప్రతి ఒక్కరూ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని ఎంఇఒ-2 హరికృష్ణ, విశ్రాంతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తిప్పేస్వామి, నాగభూషణం, ఉపాధ్యాయ బృందం సంధ్య, డి.శైలజ, రషీదా, నాగవేణి, గౌతమి, మమత, అఖిల భాను, శైలజ, రోజా, ఇందుప్రియ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌డిటి ఎటిఎల్ ఆదినారాయణ అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ వనజాక్షి మాట్లాడుతూ చిన్నతనంలోనే బాలవివాహాలు చేస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేటి సమాజంలో బాలలపై వివక్ష తీవ్రరూపం దాల్చిందన్నారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి సర్పంచు మారుతీశ్వరి రామమూర్తి, జడ్‌పిటిసి రాధాస్వామి, ఎంపిడిఒ లక్ష్మీనరసింహా, మండల విద్యాధికారి తిప్పేస్వామి, ఎస్ఐ ఎర్రిస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ, సుశీల, మహిళా పోలీసులు, ఆర్‌డిటి సిఒ మారెన్న, రామాంజి, నాగమణి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కాపు రామచంద్రారెడ్డి, సతీమణి, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ కాపు భారతి హాజరై విద్యార్థులతో గడిపారు. అనంతరం విప్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. అలాగే విద్యార్థులకు అండగా సిఎం జగన్ మావయ్య ఉన్నారన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ 6వ శివప్ప, రాయదుర్గం పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, మున్సిపల్ వార్డు సభ్యులు గోవిందరాజులు, గోవింద, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండలంలోని మౌర్య పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న బాలల దినోత్సవం జరుపుకుంటారన్నారు. అయితే మన దేశంలో మాత్రమే 6 రోజులు ముందుగా నవంబర్ 14న దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. విద్యార్థులు విద్యతోపాటు వినయంగా ఉండటం నేర్చుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

తాడిపత్రి : పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ముందుగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ నాగపీరయ్య, అలీమా మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని క్రమశిక్షణతో కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రాయలసీమ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులు అన్నారు. ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న అనంతపురంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు